క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



రామన్నపేట : పీహెచ్‌సీ రికార్డులను పరిశీలిస్తున్న ఏడీపీహెచ్‌ఓ మనోహర్

రామన్నపేట : సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు పబ్లిక్‌హెల్త్ ఆఫీసర్ మనోహర్, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ రామక్రిష్ణ అన్నారు. సోమవారం మునిపంపుల పీహెచ్‌సీతోపాటు రామన్నపేట పీపీయూనిట్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్‌ను స్టోర్ చేసే ప్రదేశాలను, వసతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పులు చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్‌ను కలిసి వర్షా వల్ల ఉత్పన్నమయ్యే ఆరోగ్య సమస్యలపై చర్చించారు. వారివెంట మండల వైద్యాధికారి అశ్విని కుమార్, హెచ్‌ఈ గోపాల్, సిబ్బంది గాదె శ్రీనివాస్, కొండల్‌రావు ఉన్నారు.

పల్లె దవాఖాన తనిఖీ

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలోని పల్లె దవాఖానాను సోమవారం భువనగిరి జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శిల్పిని తనిఖీ చేశారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు కొండ మురళిమోహన్, సురేష్ కుమార్, వసుద, రమాదేవి, హెల్త్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, హెల్త్ ఎడ్యుకేషన్ శ్రీనివాస్ రెడ్డి, డీపీఎంఓ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులను, డయాగ్నోస్టిక్ సెంటర్లను సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్ విలియం కేరి తనిఖీ చేశారు. ఆయన వెంట సీహెచ్‌ఓ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

రాజాపేట : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డీపీఓ సునంద అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం రేణికుంట గ్రామంలోని వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పర్యవేక్షించారు. ఆమె వెంట ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ, కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణ కేంద్రంలో త్రైత సిద్ధాంతప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు దేవేంద్ర, ధనలక్ష్మి, జయమ్మ, సాయికుమార్, రాజశేఖర్,నారాయణ, బాలమ్మ, బాలకృష్ణ, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని యాదాద్రి ఏసీపీ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం గణేష్ ఉత్సవ కమిటీలతో పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలు ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్‌ఐ ఉదయ్ ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: ఆధ్యాత్మిక చింతనతో వైభవంగా గణేష్ నవరాత్రోత్సవాలను జరుపుకోవాలని భువనగిరి గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ నర్సింహాచారి అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవరాత్రోత్సవాల్లో ఒక రోజు గోపూజ నిర్వహించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిశారు. సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజు, నాగరాజు, పట్నం కపిల్,సురేష్, ప్రేమ్‌కుమార్, రమేష్, రవీందర్, గణేష్ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

రామన్నపేట : ఆరోగ్యశ్రీ ఉద్యోగుల వేతనాలు పెంచాలని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్యశ్రీ ఉద్యోగులు అన్నారు. సోమవారం భోజన విరామ సమయంలో ఆరోగ్యశ్రీ రూపకర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో చంద్రయ్య, జాల సత్యనారాయణ, మహేందర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆరోగ్య మిత్రల వేతనాలు పెంచాలని ఆరోగ్య మిత్ర కమిటీ జిల్లా జనరల్ సెక్రటరి మొగులుగాని కాటమయ్య డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్సార్ చిత్ర పటానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర సిబ్బంది ఇందిరా, సుమ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జననేత వైఎస్సార్‌కు ఘన నివాళి



బీబీనగర్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మరపురాని మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వర్లోజు వెంకటేష్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 20 మంది నిరుపేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుర్వి వెంకటేష్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ రెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం నిర్వహించారు. రాజీవ్‌స్మారక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, నాయకులు ఎంఏ.ఖయ్యూం, నల్ల నర్సింహ్మా, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, రమేష్, డిల్లీ చంద్రకళ, హన్మూభాయ్, లింగస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య, ముద్దసాని సిద్ధులు, జన్నాయికోడె యుగంధర్, దొంతరబోయి న భాస్కర్, కోరె మల్లేశం పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, హజ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దీన్, ప్రకాష్, చాడ సైదులు, సిరా జోద్దీన్, ఇమ్మడి దశరథ గుప్తా, వెంకన్న, అయిలయ్య, వెంకన్న, ఏఎస్‌ఐ శ్రీనివాసాచారి, ప్రమీల, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



వలిగొండలో..

వలిగొండ : మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, సామ రాం రెడ్డి, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగ స్వామీ, వెంకన్న, చిలుగురి సత్తిరెడ్డి, రాములు, కొండూరు సాయి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జినుకల ప్రభాకర్, నాయకులు ఎండీ జమీరొద్దీన్, వనం చంద్రశేఖర్, ఎండీ నాజర్, గుర్జాల అంజిరెడ్డి, రామిని రమేష్, బాలగోని గణేష్, మోటె మారయ్య, గోపగోని శ్రీను, కొత్తపల్లి అబ్రహాంకుమార్, ఎండీ అక్రం, జెల్ల వెంకటేశం, సుధాకర్, మహబూబ్‌అలీ, వీరమల్ల రామలక్ష్మన్, ప్రవీన్, అజార్, శివ, ప్రవీన్, ఇనాయతుల్లాబేగ్, జానీ, రవీందర్, మారయ్య పాల్గొన్నారు.



రామన్నపేటలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట : వెల్లంకిలో..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని నిర్వరహించారు. అనంతరం వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏపూరి సతీష్, బాలకృష్ణ, లింగస్వామి, కొన్‌రెడ్డి నర్సింహ, చంద్రారెడ్డి, రహీంషరీఫ్,రాజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో సోమవారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, తీగుళ్ళ చంద్రయ్య, పెంటయ్య, వెంకట్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద సోమవారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా వెంకిర్యాల, కొండమడుగు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్ రెడ్డి, పాట్లోళ్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, వెంకటేష్ గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, గండు బస్వయ్య, నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆగమయ్య గౌడ్, ఉప్పలయ్య, రాజేందర్ నాయక్, జంగయ్య యాదవ్, నర్సింహ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న వైఎస్ అభిమానులు



సంస్థాన్ నారాయణపురం : వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేస్తున్న నాయకులు



గుండాల : వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ రూరల్: చిన్నకొండూర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : చేనేత చేయూత పథకానికి (త్రిఫ్ట్) రూ.90 కోట్ల నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్, చేనేత సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, చేనేతకార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల సృజన, సీత సత్యనారాయణ, చేనేత నాయకులు అంకం పాండు, కూరపాటి బాబు, జోగు శ్రీనివాస్, ఏర్వ నీలమ్మ, భోగ నర్సింహ, కలకుంట్ల రమేశ్, గణేశ్, అమృతం బాలరాజు, మమత, రాములు పాల్గొన్నారు.

మోత్కూరు : చేనేత పవర్ లూమ్ కార్మికుల త్రిఫ్ట్ పథకం బకాయిలు విడుదల చేయడం హర్షణీయమని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో పోచం కన్నయ్య, యాదయ్య, నర్సయ్య, లక్ష్మయ్య, వంగరి యాదగిరి, పసునూరి రమేష్, పోచం రాజు, వేముల దశరథ, మచ్చగిరి, రేగోటి శ్రీనివాస్, తాటి లక్ష్మణ్, గుర్రం అంబదాస్, సోమయ్య, హరినాథ్, నర్సయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్

చౌటుప్పల్ /చౌటుప్పల్ రూరల్: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనకు చౌటుప్పల్ పట్టణం మీదుగా వెళ్లారు. దీంతో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని జంక్షన్‌ల వద్ద బలగాలను మోహరించారు. మండలంలోని తుప్రాన్‌పేట నుండి గుండ్లబావి గ్రామం వరకు జాతీయ రహదారి పై పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ప్రత్యేకంగా బందోబస్తులో పాల్గొని పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 4న రెడ్‌క్రాస్ సొసైటీ, టీఎస్‌యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టి.ఉప్పలయ్య, దర్శనం వెంకన్న, జె.సుబ్రహ్మణ్యంశర్మ, సత్తయ్య, టి.మనోహరాచారి, సత్యనాథ్, మెట్టు మంగేష్, బుస్సా రవి, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్ : చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, గోలి పింగల్‌రెడ్డి, పాటోళ్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

భువనగిరిటౌన్ : వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు, ఖాజీమొహల్లాలో పర్యటించారు.డ్రెయినేజీలకు వెంటనే మరమ్మతు చేసి నీరు సక్రమంగా పారేలా చూడాలని సూచించారు. యూజీసీ అండర్ గ్రౌండ్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు, ప్రమోద్‌కుమార్, నర్సింహ, జలీల్ పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దు



యాదగిరిగుట్ట రూరల్: రుణమాఫీ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

యాదగిరిగుట్ట రూరల్: రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో రుణమాఫీ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి సుధారాణి, ఏఈఓ విరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని తుర్కపల్లి, సూరారం, బాచుప్పల గ్రామాల్లో సోమవారం రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించారు. రైతు కుటుంబాల ఆధార్ కార్డులను పరిశీలించి సెల్ఫీ ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎజాజ్ అలీఖాన్, ఏఈఓలు వెంకన్న శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, రైతులు నర్సింహ, దిండిగాల సత్తయ్య, సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి బి.గోపాల్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్, ఏఈఓలు నాగార్జున, శాలిని, శివకుమార్, రైతులు మాదవరెడ్డి, రాములు, మల్లయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రుణమాఫీ కాని రైతులు తమ వివరాలను అందజేసి వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని ఏడీఏ పద్మావతి అన్నారు. సోమవారం మండలంలోని కొరటికల్‌లో రుణమాఫీ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అరుణకుమారి, ఏఈఓలు సరిత, క్రాంతి, మనీష, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వద్దేమాన కీర్తి, ఏఈఓలు తుంగ గోపినాథ్, ముప్పిడి అశోక్, అంబటి వేణు తదితరులు పాల్గొన్నారు.

దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్

గుండాల : పోలీసులపై దురుసుగా ప్రవర్తించి గ్రామంలో జరిగే పండుగకు అంతరాయం కలిగించిన వ్యక్తిని రిమాండ్ చేసిన సంఘటన గుండాల మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు.. గత నెల 25న బండకొత్తపల్లి గ్రామంలో గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన నల్గొండ రమేష్ తాగిన మైకంలో గ్రామ దేవతల చుట్టూ ట్రాక్టర్ నడిపి బీభత్సం సృష్టించాడు. అక్కడే ఉన్న ప్రజలతోపాటు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మధుకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. సోమవారం ఆలేరు కోర్టులో హాజరుపరిచి భువనగిరి సబ్ జైలులో రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు చెప్పారు.

చెక్‌డ్యామ్ పరిశీలన



చెక్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం)–కొరటికల్ గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై ఇటీవల నిర్మించిన చెక్‌డ్యామ్ నిండి అలుగుపోస్తుంది. సోమవారం ఐబీ డీఈ సునిల్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మలు చెక్ డ్యామ్‌ను పరిశీలించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కందడి అనంతరెడ్డి, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలి



అడ్డగూడూరు : యాదలవాగును పరిశీలిస్తున్న ఆర్డీఓ అమరేందర్



భూదాన్‌పోచంపల్లి : శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు

మోటకొండూర్ : వర్షాలు తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ అమరేందర్ అన్నారు. మండలంలోని చందేపల్లి గ్రామంలో పాతబడిన ఇంట్లో నివాసం ఉంటున్న కుటుంబాన్ని సోమవారం పునరావాసంగా కమ్యూనిటీ హాల్‌కు తరలించారు. అలాగే కొండాపూర్ గ్రామ సమీపంలోని కాల్వపల్లి రోడ్డుపై ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ఉధృతిని పరిశీలించి భారీకేడ్లను ఏర్పాటు చేయించారు. ఆయన వెంట తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ చంద్రశేఖర్, ఆర్‌ఐ నరేష్, కార్యదర్శి భవాని, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాగుల పరిశీలన

అడ్డగూడూరు : మండలంలోని యాదలవాగు ,నక్కవాగులను సోమవారం భువనగిరి ఆర్డీఓ అమరేందర్ పరిశీలించారు. వాగుల వద్ద బందోబస్తు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మండల పత్యేక అధికారి కృష్ణ , తహసీల్దార్ శేషగిరి రావు , ఎంఆర్‌ఐ రాజేష్, ఏఆర్‌ఐ ఉంపేదర్ తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ రూరల్: వర్షాలు తగ్గే వరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకాధికారి రవీందర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు కూలిన ఇళ్లను సోమవారం తహసీల్దార్ రు శ్రీనివాసరావు, ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. మర్యాల గ్రామంలోని గోరవంత పెద్ద నర్సింహ, ఎస్‌కే ఖలీల్, యావపూర్ గ్రామంలో ఓ గిరిజనుడి తక్షణసాయంగా రూ. 3200ల చొప్పున అందజేశారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండొద్దు

భూదాన్‌పోచంపల్లి : భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసం ఉండొద్దని మున్సిపల్ విపత్తు నిర్వహణ ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యామ్‌సుందర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కె. వీరారెడ్డితో కలిసి పట్టణ కేంద్రంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించారు. అందులో నివాసం ఉంటున్న వారితో మాట్లాడి సురక్షిత ఇళ్లలో నివాసం ఉండాలని సూచించారు. అనంతరం పోచంపల్లి పెద్ద చెరువును పరిశీలించారు. పర్రె కాలువ వద్ద ఎగువ నుంచి వరద నీరు మెయిన్‌రోడ్డుపైకి వస్తున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వీరివెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, ఖయ్యూమ్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని జూలూరు–రుద్రవెల్లి లోలెవల్ మూసీ బ్రిడ్జిని తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌ఐ వెంకటరెడ్డి సందర్శించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని ధర్నా



అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు, నాయకులు

భువనగిరిటౌన్ : డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట దరఖాస్తుదారులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తై ఏడాదిన్నర గడిచినా ఇప్పటి వరకు పంపిణీ చేయడం లేదన్నారు. అప్పట్లో అధికారులు దరఖాస్తులు కూడా స్వీకరించారని, లబ్ధిదారులను ఎంపిక చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్లలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మాయ కృష్ణ, కిరణ్‌కుమార్, ఎనబోయిన ఆంజనేయులు, రత్నపురం బలరాం, ఏశాల అశోక్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

భూదాన్‌పోచంపల్లి : ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగుడాల శివ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లన్నీ అధ్వానంగా తయారవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, శ్రీన్‌రెడ్డి, సామల సత్తిరెడ్డి, శ్రీకాంత్, జయమ్మ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

బీబీనగర్ : వ్యక్తి అదృశ్యమైన ఘటన బీబీనగర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముడుచింతలపెల్లికి చెందిన మేడిపెల్లి రాజయ్య (58) కొంతకాలంగా బీబీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. రాజయ్య గత నెల 30వ తేదీన బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని బయలుదేరి అక్కడికి చేరుకోలేదు. ఫోన్ స్విచాఫ్ చేసి ఉంది. చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. సోమవారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చౌటుప్పల్ : శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య, కమీషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బొబ్బిళ్ల మురళి, కాంశెట్టి చంద్రశేఖర్, వెంకటేశం, శ్రీలతశ్రీనివాస్‌చారి, నర్సింహ, మంచికంటి భాస్కర్‌గుప్త, ఉప్పల కృష్ణ, సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, శ్రీరాములు, ఎంఎస్.గౌడ్, రమేష్, శ్రీకాంత్, భరత్, వెంకటేశం పాల్గొన్నారు. మారుతీనగర్‌లోని శ్రీపెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, ముత్యాల భూపాల్‌రెడ్డి–పుష్పలత, రాఘవరెడ్డి, నామని వీరేశం, కలకుంట్ల శివ, పద్మరుషి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని కనుక దుర్గమ్మ ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యాదాద్రి జిల్లా కమిటీ, వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో కొడితాల శిరీష జ్ఞాపకార్థం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, అంజయ్య స్వామి, సంతోష్, కుమార్, బేతిరాములు, బాలస్వామి, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.